www.siridaily.com

RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

సోమవారం
08-06-2026

సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 155

MEDAK, SANGAREDDY, SIDDIPET

పేజీలు : 7

## టిఆర్ఎస్ తోనే సంగారెడ్డి జిల్లా అభివృద్ధి సాధ్యం

- బుల్లెట్ ట్రైన్ ఇవ్వకపోతే ఎంపీ రఘునందన్ రావు నోరు మెదపరు?
- బీజేపీని ప్రశ్నించాల్సిన మిగతా పార్టీలు ఎందుకు సైలెంట్ అయ్యాయి
- అన్ని పార్టీల నాయకులు దోచుకుంటూ ప్రజలను ఆగం చేస్తున్నారు
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత
- సంగారెడ్డి, పటాన్ చెరు లో పార్టీ జెండాల ఆవిష్కరణ

3










# మారీచి మనదే దాని జోలికెళ్లొద్దు!

### అధికారులకు అధికార పార్టీ ఎమ్మెల్సీ హుకుం?

- అధికారులకు రాజకీయ అండ కలిసొచ్చిందా?
- అందుకే చర్యలకు వెనుకంజ వేస్తున్నారా ?
- వివాదాల విల్లా ప్రాజెక్ట్ లో ఇక కొనుగోలుదారులు బలిపశువులు కానున్నారా?
- ఫిర్యాదులు వచ్చినా ఎందుకు విచారణ ముందుకు సాగుతలే..?
- సామాన్యులకు ఒక న్యాయం.. ప్రభావశీలులకు మరో న్యాయమా..?
- ప్రజల్లో కొత్త అనుమానాలకు తావిస్తున్న ప్రచారం



డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి

రామచంద్రపురం (పటాన్‌చెరు), జూన్ 7 (సిరి న్యూస్): "మారీచి మనదే..! దాని జోలికెళ్లొద్దు..!" అంటూ అధికార పార్టీకి చెందిన, ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడైన ఓ కీలక ఎమ్మెల్సీ సంబంధిత అధికారులకు స్పష్టమైన సంకేతాలు పంపారనే ప్రచారం ఇప్పుడు పటాన్‌చెరు రాజకీయ, అధికార వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ వ్యవహారంలో సీఎంసీ అధికారులు ఇప్పటివరకు వివాదాస్పద విల్లా ప్రాజెక్ట్ కు ఇచ్చిన మద్దతుకు ఆ రాజకీయ అండ తోడైందన్న ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. అందుకే ఫిర్యాదులు వచ్చినా చర్యలు కనిపించడం లేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

4



- పలువురికిచ్చిన మౌఖిక ఆదేశాలు రద్దయినా మేడంమాత్రం అక్కడే
- డివిజన్ ఉద్యోగి అనధికారంగా క్యాష్ విధులు ఎలా చూస్తారు?
- అవకతవకలు జరిగినప్పుడు బాధ్యత ఎవరిది !



2

# పోస్టింగ్ ఒక చోట.. పని మరో చోట!

### మౌఖిక ఆదేశాలతో మేడం డ్యూటీ పటాన్‌చెరు విద్యుత్ డివిజన్‌లో దుస్థితి

రామచంద్రాపురం(పటాన్‌చెరు), జూన్ 7( సిరిన్యూస్): పటాన్‌చెరు విద్యుత్ డివిజన్ కార్యాలయంలో ఉద్యోగులకు పోస్టింగు ఒకచోట ఉంటే పని ఇంకో చోట చేస్తుంటారు. ఇదే విషయంలో ఫిర్యాదులు రావడంతో పలువురిని పోస్టింగ్ ఉన్న చోటే పనిచేయాలని ఆదేశించారు. కానీ అక్కడ ఒక మేడం మాత్రం అందుకు అతీతం అనుకుంటా ..ఆమె డివిజన్ కార్యాలయంలో పోస్టింగ్ లో ఉండగా ప్రస్తుతం ఈఆర్ఓలో పనిచేస్తుంది. అందుకు కారణం ఆమెకు అక్కడి అధికారుల మద్ద తేనట. ఇదే విషయాన్ని సదరు ఉద్యోగిని బహిరంగానే చెబుతుండడం విశేషం.

- సర్కార్ భూములకు ఫెన్సింగ్ వేయాలని జనం డిమాండ్
- ఫేక్ జీవోలు.. నకిలీ రికార్డులు
- పక్కా స్కెచ్ తో వందల కోట్ల భూములు స్వాహా
- రాజకీయ అండ.. నకిలీ పత్రాల దందా
- ఖద్దరు చాటున కబ్జా కోరలు
- లీడర్ల లీలలతో కరిగిపోతున్న ప్రభుత్వ ఆస్తులు
- కోట్ల రూపాయల భూములను మింగేస్తున్న కిలాడీలు
- బోర్డులు పీకేస్తూ భూములు నొక్కేస్తున్నారు
- సర్కారు హెచ్చరికలు బూడిదలో పోసిన పన్నీరేనా
- సర్వేల రారాజు ఏడి రిపోర్ట్ లు

కబ్జాల జోలికి వస్తే ఖబర్దార్

భయంతో వెనకడుగు వేస్తున్న యంత్రాంగం



5

# కళ్ళముందే సర్కార్ ఆస్తులు లూటీ!

- చట్టాన్ని చుట్టేస్తున్న ధన బలం
- సర్కార్ అధికారులకే బిల్డర్ల బెదిరింపులు

అమీన్ పూర్, జూన్ 7 (సిరిన్యూస్) :అమీన్ పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని బీరంగూడ టెంపుల్ కమాన్ నుండి శివాలయంకు వెళ్ళే ప్రధాన రహదారి కి ఆనుకొని ప్రభుత్వ భూమి అని తెలిసి కూడా బై నంబర్లతో అక్రమ బహుళ నిర్మాణాలు చేపట్టుతున్నారు. రెవెన్యూ అధికారులు పనులు అడ్డుకొని కొంత స్థలాన్ని కొందరు అక్రమించి నిర్మాణ పనులు చేస్తుండగా అధికారులు గుర్తించి అక్రమణలు పూర్తిగా తొలగించారు.